తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
22 ఏప్రిల్ 2024
పేజీలు : 08



## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డి

**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 21 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండలం నాగసానిపల్లి గ్రామానికి చెందిన నాయుడు కుమారుడు వివాహానికి వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తన కొడుకు కోడలు ఆశీర్వదించేందుకు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య డప్పు వాయిద్యలతో ఘన స్వాగతం పలుకుతూ గ్రామస్తులు ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, పెబ్బేరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్, సాగర్ భాను, ప్రకాశ్ రెడ్డి, పాతపల్లి మాజీ సర్పంచ్ రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీగా మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించండి

### మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్ నగర్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి కి మద్దతుగా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మూసాపేట, అడ్డాకుల మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిలు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే మళ్లీ ఎంపీ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వచ్చిందని, మళ్లీ మాయమాటలు చెప్పి ప్రజలను మోసగించేందుకు కాంగ్రెస్ నాయకులు వస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్, బిజెపి మహబూబ్ నగర్ అభివృద్ధికి కృషి చసింది ఏమీ లేదని వారు ఆరోపించారు. గతంలో కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు కూడా పార్లమెంట్ ఎన్నికల్లో బరిలో ఉన్నారని, ఓటమి తర్వాత వారు మళ్ళీ ప్రజలను పట్టించుకోలేదని, ఈ ఎన్నికల తర్వాత కూడా ప్రజలను పట్టించుకోరని, అనునిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించే బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని వారు కోరారు. మన్నె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టాన వర్గం నాకు రెండవసారి పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చిందని, మీరందరూ రెండోసారి ఆశీర్వదించి నన్ను ఎంపీగా గెలిపించి మీ సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జ్ పల్లె రవి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వేసవి క్రికెట్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



- క్రికెట్ అకాడమీ మైదానంలో ప్రారంభమైన శిక్షణా శిబిరం
- ఉమ్మడి మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ కార్యదర్శి రాజశేఖర్

నాగర్ కర్నూల్ ఆర్సీ ఏప్రిల్ 21(జనం సాక్షి):

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని నల్లవెల్లిలోని నాగర్ కర్నూల్ క్రికెట్ అకాడమీ మైదానంలో నెలరోజుల పాటు నిర్వహించ నున్న ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని ఆదివారం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యర్శి యం.రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని..4

## రాజకీయ కక్షతోనే నన్ను టార్గెట్ చేస్తున్నా ఎమ్మెల్యే

- కుట్రలు చేసి 2018లో మల్లురవిని ఓడించింది మీరు..
- కుట్రలు కుతంత్రాలు బిఆర్ఎస్‌లో లేవు
- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ యువనేత, ఎంపీటీసీ అభిమన్యు రెడ్డి ఫైర్

**బాలనగర్ ఏప్రిల్ 21 (జనం సాక్షి)**

రాజకీయ కక్షలో భాగంగా తనను జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి టార్గెట్ చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, దొండ్లపల్లి ఎంపీటీసీ చించోడు అభిమన్యు రెడ్డి ఆరోపించారు. బాలానగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, దళిత బిడ్డ డాక్టర్ మల్లురవిని కుట్రలు చేసి ఓడించింది మీరేనని, మల్లు రవి ఓడితేనే తర్వాత జడ్చర్లలో తనకు ఎమ్మెల్యే టికెట్ వస్తదని అనిరుద్ రెడ్డి కుట్రలు చేసి ఓడించినట్లు ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్‌లో కుట్రలు ఉండవని నమ్ముకున్న కార్యకర్తల కోసం నాయకుడు పని చేస్తాడని ఆయన స్పష్టం చేశారు. 4లో..





## కేంద్రంలో మరోసారి నరేంద్రుడి ప్రభుత్వమే

**శివ్వంపేట ఏప్రిల్ 21 (జనం సాక్షి):**

కేంద్రంలో మరోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వమే ఏర్పాడబోతుందని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పెద్ద పులి రవి అభిప్రాయపడ్డారు. ఆదివారం మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు ప్రధాన వీధుల గుండా తిరుగుతూ భారత్ మాతాకీ జై, ఫిర్ ఎక్ బార్ మోడీ సర్కార్, ఆప్ కీ బార్ చార్సావ్ పార్ అనే నినాదాలతో హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎంపీపీ రమణారావు, మండల ప్రధాన కార్యదర్శులు అశోక్ సాదుల, కొండల్ రావు, సుదర్శన్, బీజేవైఎం మండల అధ్యక్షులు బల్కంపేట భాస్కర్, సీనియర్ నాయకులు విజయ్, ఎల్లేష్ యాదవ్, బూత్ అధ్యక్షులు గణేష్, స్వామి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**సదాశివపేట ఏప్రిల్ 21 (జనం సాక్షి):**
సదాశివపేట పట్టణంలోని చింత ప్రభాకర్ నివాసంలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేసి చింతా ప్రభాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, శివరాజ్ పాటిల్, మున్సిపల్ కౌన్సిలర్లు ఆకుల శివకుమార్, వీరేశం, నసిరోద్దీన్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, రాజు డాకూరు అశోక్, శివకుమార్, బిఆర్ఎస్ కొండాపూర్ మండల అధ్యక్షులు విఠల్ తదితరులు పాల్గొన్నారు.



# పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ మంత్రి, మాజీ ఎంపి

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 21 (జనం సాక్షి)**
వనపర్తి నియోజక వ్యాప్తంగా జరిగిన పలు వివాహ వేడుకల్లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపి రావుల చంద్రశేఖరరెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. నిరంజన్ రెడ్డి వరుసగా వనపర్తి, పెబ్బేరు, ఘనపురం మండలాల యందు పాల్గొన్నారు. రావుల చంద్రశేఖరరెడ్డి పర్వతాపూర్ నందు శ్రీ కోటమైసమ్మ నూతన దేవాలయంను సందర్శించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. వారి వెంట బిఅరెస్ నాయకులు నందిమల్ల అశోక్, బీచూపల్లి యాదవ్, జహంగీర్, అరుణ్ యాదవ్ తదితరులున్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**మానవపాడు, ఏప్రిల్ 21 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో మానవపాడు మండల పరిధిలోని మద్దూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకట్రాముడు కుమారుడు రమేష్ వెడ్స్ శ్రీదేవి వివాహ వేడుకకు ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ చైర్మన్ టి గోపాల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ ఎంపీ బరిలో బొదిగెలి శ్రీనివాస్..?

## నేడో రేపో బీఎస్పీ అభ్యర్థిగా ప్రకటించే అవకాశం!



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
మహబూబ్ నగర్ పార్లమెంటు బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) అభ్యర్థిగా నారాయణ పేట జిల్లాకు చెందిన బొదిగెలి శ్రీనివాస్ ని ప్రకటించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం!.. గతంలో పేట నియోజకవర్గం నుండి రెండు పర్యాయాలు ఎమ్మెల్యే గా పోటీ చేసిన అనుభవంతో పాటు ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేసే వ్యక్తి ప్రజల్లో ఆయనకు సానుకూల అంశం. బహుజన వాదం నమ్ముకునే వ్యక్తి, నాలుగు జాతీయ పార్టీల పోటీతో బహుజనుల ఓట్లు భారీగా చీలిపోయే అవకాశం ఉన్నది. ఇదే చీలికతో ప్రధాన పార్టీలకు ఇబ్బంది కలిగించే అవకాశం లేకపోలేదు. మహబూబ్ నగర్ పార్లమెంటు పరిధిలో బహుజన కులాల ఓట్లే అభ్యర్థుల గెలుపును నిర్దారిస్థాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

# దామోదర్ రెడ్డి చిత్రపటానికి నివాళులుర్పించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 21 (జనం సాక్షి)**
ఖిల్లా గణపురం మండలం పర్వతాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి చిత్రపటానికి కండువా వేసినివాళులర్పించారు ఆయనతో పాటు జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షుడు రమేష్ గోవర్ధన్ రెడ్డి సునీల్ అజీమ్ తదితరులు ఉన్నారు.





**పెట్రోల్ పంపును ప్రారంభించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు**
ఖిల్లా గణపురం సోలిపూర్ పరిధిలోని సురేష్ కు చెందిన పెట్రోల్ పంపును రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్, జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్, కే బాల్ రెడ్డి,పి యాదయ్య, అజీమ్, పి భూపాల్ రెడ్డి, సయ్యద్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



# 23న వీర హనుమాన్ విజయ శోభాయాత్ర

**మఖ్తల్ ఏప్రిల్ 21 (జనం సాక్షి)**
మక్తల్ పట్టణంలో విశ్వహిందూ పరిషత్ బజరంగదళ్ ఆధ్వర్యంలో ఈనెల 23 వ తేదీ మంగళవారం రోజు వీర హనుమాన్ విజయ శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ ప్రతినిధులు వి. భీమ్ రెడ్డి, వాకిటి రమేష్, పసుపుల భీమేష్ తెలిపారు. ఈ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వీర హనుమాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వీర హనుమాన్ విజయ శోభాయాత్ర ఈనెల 23 వ తేదీన మంగళవారం సాయంత్రం 4:00 గంటలకు స్థానిక మక్తల్ పట్టణంలోని చత్రపతి నగర్ శివాలయం నుండి వీరా హనుమాన్ విజయ శోభాయాత్ర ప్రారంభమై కాలేజీ రోడ్, యాదవ నగర్, కురువ గేరి, వాకిటి వీధి, గాంధీ చౌక్, ఆజాద్ నగర్ చౌరస్తా మీదుగా పడమటి ఆంజనేయ స్వామి దేవాలయముకు చేరుకుంటుందని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులు, వివిధ హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ ప్రతినిధులు వాకిటి భీమన్న, మల్లికార్జున రావు, శ్రీనివాసులు, రాహుల్, రామాంజనేయులు, నరేష్ కుమార్, బాలరాజు గౌడ్ పాల్గొన్నారు.

# చెరువులో పడి వ్యక్తి మృతి

**బిజినేపల్లి ఏప్రిల్ 21(జనం సాక్షి)**
చేపల వేటకు వెళ్లి చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం మండల పరిధిలోని సల్కర పెట్ గ్రామంలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పల్లెపు శ్రీనివాస్ 35 చేపలు పట్టేందుకు గ్రామంలో గల మేడికుంట చెరువులోకి వెళ్ళాడు. ప్రమాదవశాత్తు కాళ్లకు వాళ్ల చుట్టుకోవడంతో నీటిలో మునిగి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు వారు తెలిపారు.

# లక్కీ డీప్ ద్వారా మైనార్టీ విద్యార్థుల సీట్ల ఎంపిక

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
మైనార్టీ గురుకుల 5వ తరగతి విద్యార్థుల సీట్ల ఎంపిక లక్కీ డిప్ ద్వారా ఈ నెల 25 గురువారం ఉదయం 10 గంటలకు తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల నారాయణపేటలో ఎంపిక చేస్తున్నట్లు మైనార్టీ సంక్షేమ అధికారి ఎం. ఏ.రషీద్,సమన్వయ కర్త మహబూబ్ ఖాన్, ప్రిన్సిపల్ శ్వేత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి మైనారిటేతర ప్రవేశాల కోసం ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు తల్లిదండ్రుల ,అధికారుల సమక్షంలో నారాయణపేట బాలుర, మక్తల్ బాలికలకు సంబంధించిన లక్కిడిప్ తీయబడునని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా పాల్గొనాలని, లక్కీడిప్ ద్వారా ఎంపికైన 5వ తరగతి విద్యార్థులకు సీట్లు కేటాయిస్తారని ఒక ప్రకటనలో సూచించారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

బిజినేపల్లి ఏప్రిల్ 21 (జనం సాక్షి)
మండల కేంద్రానికి చెందిన కరిగల్ల రామచందర్ 56 అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కాలుజారి వాళ్లు గుంతలో పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడి కుటుంబాన్ని టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ బాలస్వామిలు ఆదివారం నాడు పరామర్శించి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట మంగి కృపయ్య, మంగి మురళి, గుంపాల రాములు, ముల్గర పరశు రాములు, బొడ్డు అర్జున్, ముల్గర అశోక్ తదితరులున్నారు.

# రాజకీయ కక్షతోనే నన్ను టార్గెట్ చేస్తున్నా ఎమ్మెల్యే

బాలానగర్ గ్రామపంచాయతీలో గల సర్వేనెంబర్ 118లో నిర్మించిన స్మశాన వాటికను గ్రామపంచాయతీ తీర్మానం మేరకే గ్రామపంచాయతీ కూలగొట్టడం జరిగిందన్నారు. తిరిగి గ్రామపంచాయతీ వేరే దగ్గర భూమి చూపిస్తే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్మించడం జరిగిందని అన్నారు. ఇలాంటి విషయాలపై ఎంతవరకైనా తాను రావడానికి సిద్ధంగా ఉన్నానని, ప్రభుత్వం మీది, వ్యవస్థలు మీవి కాబట్టి ఫోరెన్సిక్ ల్యాబ్ అయినా సరే, లైవ్ డిటెక్టర్ అయినా సరే, నిజ నిజాలు తెలుసుకునేందుకు నేను సిద్ధంగా ఉన్నానని, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సిద్ధమేనా అని ఆయన సవాల్ చేశారు .అనంతరం బాలనగర్ వైస్ ఎంపీపీ వడ్ల వెంకటాచారి మాట్లాడుతూ బాలానగర్ లోని 118 సర్వే నెంబర్ గవర్నమెంట్ ల్యాండ్ కాదాని, కాలేజీ పట్టా భూమి అని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు 1956లో ఆ భూమికి కలెక్టర్ పట్టా ఇవ్వడం జరిగిందన్నారు. వారాహి ఇన్ఫ్రా వెంచర్ యజమాని శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే లాగా అత్తమామ ఆస్తులపై పైకి రాలేదని, తాము కష్టపడి పనిచేసి అంచలంచెలుగా ఎదిగామన్నారు. తన వెంచర్ పై ఎమ్మెల్యే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఇది తిరిగి రిపీట్ అయితే పరువు నష్టం ధావ వేస్తామని ఆయన స్పష్టం చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే ఇలా దిగజారుడు రాజకీయాలు చేయడం పద్ధతి కాదన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రణీల్ చంద్ర మాట్లాడుతూ 1956లో గంగోజీ కుటుంబానికి అసైన్మెంట్ పట్టా ఇవ్వడం జరిగిందన్నారు. రికార్డు ఉన్నది కాబట్టి ఎన్ ఒసికి అప్లై చేసుకొని సేల్ డీడ్ ద్వారా అమ్మడం జరిగిందన్నారు. ఉన్నతధికారులను ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తప్పుదోవ పటస్తున్నారని ఆయన ఆరోపించారు. పట్టా భూమిలో 1.34 గుంటలు కావాలని ఇరిగేషన్ అధికారులు అంటే తాము రెండు ఎకరాల 7 గుంటల భూమిని విడిచిపెట్టామని పేర్కొన్నారు. ఎంపీ ఎలక్షన్ కు ఫండ్ కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారులను ఇబ్బంది పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకు ఈ భూమిపై ఎమ్మెల్యే కక్ష కట్టారో చెప్పాలని, లేదంటే ముఖ్యమంత్రి ఇంటికి వెళ్లి సమస్యను పరిష్కరించుకుంటామని వారు పేర్కొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం



**కృష్ణ. ఏప్రిల్ 21 (జనం సాక్షి)**

మండలం టైరోడ్డులో మండలంలోని 29 మంది బీజేపీ బూత్ అధ్యక్షుల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం. కార్యక్రమంలో అనివార్య కారణాల రీత్యా నిన్న కాంగ్రెస్ కండువా కప్పుకున్న బూత్ అధ్యక్షులు ఉప్పరి శరణప్ప తిరిగి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ్ నియోజకవర్గం నాయకులు రవీందర్ రెడ్డి, బలరాం రెడ్డి మాట్లాడుతూ,మన అభ్యర్థి డీకే అరుణమ్మ గెలుపు కోసం బూత్ స్థాయిలో మెజారిటీ ఓట్లు సాధించుట కొరకు 10 సంవత్సరాల్లో ప్రధాని నరేంద్ర మోడీ దేశం అభివృద్ధి కోసం ప్రజ ల సంక్షేమం కోసం శ్రీనివాసులు శ్రీనివాసులుతీసుకున్న సహాసో పేత నిర్ణయలు కేంద్ర ప్రభుత్వం పథకాలు వికరిస్తూ ఓటర్లను కలవలని బూత్ అధ్యక్షులకు సూచించారు. కార్యక్రమంలో మండలం అధ్యక్షులు జి శ్రీనివాస్‌లు ప్రధాన కార్యదర్శులు నల్లే నర్సప్ప, దండు రాఘవేంద్ర, ఎంపీటీసీ కొంకల్ వెంకటేష్, గద్వాల జిల్లా ఓబీసీ నాయకులు గోకరే 29బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.



## పేదింటి వధువు పెళ్ళికి పుస్తె మట్టెలు బహుకరణ

**చేర్యాల ఏప్రిల్ 21 (జనం సాక్షి):**

చేర్యాల పట్టంలోని రాజీవ్ నగర్‌కు చెందిన పేద కుటుంబం చెక్కిళ్ల కనకయ్య గౌడ్ లక్ష్మిల ద్వితీయ కుమార్తె దివ్య వివాహానికి సంఘ సేవకులు, ఉపాధ్యాయులు అందె విజయ్ కుమార్ అమల దంపతులు ఆదివారం పుస్తె మట్టెలు అందించారు. పేద వారికీ సహాయం చేయడంలోనే సంతోషం ఉంటుందని వారు తెలిపారు.



## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికునికి గాయాలు

**చేర్యాల ఏప్రిల్ 21(జనం సాక్షి) :**

చేర్యాల మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన గొట్టిపర్తి నర్సయ్య గౌడ్ అనే గీతా కార్మికుడు రోజువారీ వృత్తిలో భాగంగా ఆదివారం ఉదయం తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడ్డాడు. అతనికి నడుముకు తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యులు, స్థానికులు అత్యవసర చికిత్స నిమిత్తం సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన గీత కార్మికున్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు కోరారు.

## చంద్రశేఖర్ నగర్ గ్రామంలో కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రాం విజయవంతం చేద్దాం

### మానవపాడు ఎస్ఐ చంద్రకాంత్

**మానవపాడు, ఏప్రిల్ 21**

**(జనం సాక్షి)**



జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు ఎస్ఐ చంద్రకాంత్ ఆదివారం మాట్లాడుతూ.. జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు..మంగళవారం సాయంత్రం ఆరు గంటలకు ఎస్సై చంద్రకాంత్ ఆధ్వర్యంలో మానవపాడు మండల పరిధిలోని చంద్రశేఖర్ నగర్ గ్రామంలో కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



## కరాటే బెల్టు టెస్టుల్లో చేర్యాల దే పైచేయి

**చేర్యాల ఏప్రిల్ 21 (జనం సాక్షి) :**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఓ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన కరాటే బెల్టు టెస్టులకు చేర్యాల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కరాటే బెల్టు టెస్ట్ జపాన్ కరాటే షోటో ఫెడరేషన్ తెలంగాణ చీఫ్ మరియు ప్రెసిడెంట్ ఎమ్మెస్ పాషా సెన్సయి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

**నారాయణపేట జిల్లాలో ఆదివారం బిఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి పలు శుభ కార్యాల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.**



## పలు వివాహ కార్యక్రమాలలో పాల్గొన్న బండ్ల బ్రదర్స్

**గద్వాల నడిగడ్డ, మార్చి 21 (జనం సాక్షి)**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి,రమ్య ఇండస్ట్రీస్ అధినేత సీడ్స్ ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్ రెడ్డి ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గంలో పలు వివాహ కార్యక్రమాలలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసే ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట ధరూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వేసవి క్రికెట్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి..**

ఈ ప్రాంత యువకులు సద్వినియోగం చేసుకొని క్రికెట్ రంగంలో రాణించాలని ఆయన కోరారు. నాగర్ కర్నూల్ జిల్లాలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాలకుశిక్షణ ఇన్చార్జిలు గా మొహమ్మద్ మోసిన్, సతీష్ లు ఉంటారని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను వెలికితీయాలన్న సంకల్పంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఉచిత శిక్షణ శిబిరాలను నిర్వహించి క్రికెట్ రంగంలో నిష్ణా తులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ శిక్షణ ఇస్తున్నామన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే వేసవి క్రికెట్ ఉచిత శిక్షణ శిబిరాలకు అనూహ్య స్పందన వస్తుందన్నారు. నాగర్ కర్నూల్ పట్టణంలో 97మంది యువకులు తమ పేర్లను నమోదు చేసుకొని శిక్షణ కోసం రావడం అభినందనీయమన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నెలరోజుల పాటు నిర్వహిస్తున్న క్రికెట్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని క్రికెట్ క్రీడా పట్ల మెలుకువలు నేర్చుకోవాలని మహమ్మద్ మోసిన్, సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారుడు రామన్ గౌడ్ తోపాటు శిక్షణ పొందే క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫస్టియర్ సెమిస్టర్-1 పరీక్ష ఫీజు చెల్లించాలి

### అభ్యాసక సహాయ కేంద్రం సమన్వయకర్త వర్కాల శ్రీనివాసులు

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 21(జనం సాక్షి):**



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం విద్యార్థులు డిగ్రీ మొదటి సంవత్సరం సెమిస్టర్ -1 పరీక్ష ఫీజు మే 6వ తేదీలోపు చెల్లించాలని నాగర్ కర్నూల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభ్యాసక సహాయ కేంద్రం సమన్వయకర్త వర్కాల శ్రీనివాసులు తెలిపారు. కాగా, పరీక్షలు మే 26 నుండి జూన్ 1 వ తేది వరకు జరుగుతాయని మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించాలని లేదా 7382929779 నెంబర్‌ను సంప్రదించవచ్చు అని ఆయన తెలిపారు.





## బీసీ గురుకులకు ఎంపికైన అన్నా చెల్లెలు

**శివ్వంపేట ఏప్రిల్ 21 (జనం సాక్షి):**
బీసీ గురుకుల పాఠశాల 5వ తరగతికి అన్నా చెల్లెలు ఎంపికయ్యారు. మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన రాజిపేట ఆదిత్య, అతడి సొంత చెల్లెలు రాజిపేట ఆరాధ్య లు మండల పరిధిలోని గోమారంలోని అక్షర ప్రవేటు పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నారు. వీరు ఇరువురు కూడా బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల 5వ తరగతి కోసం ప్రవేశ పరీక్ష రాశారు. ఇటీవల వెలువడిన పరీక్ష ఫలితాల్లో ఆదిత్య కౌడిపల్లి తునికి బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలకు, ఆరాధ్య నర్సాపూర్ బీసీ సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల(రావెల్లి)కీ ఎంపికయ్యారు. అన్నా చెల్లెలు ఇద్దరు ఎంపిక కావడంతో తల్లి దండ్రులు రాజిపేట లావణ్య, రాజిపేట వెంకటేశం లతో పాటు పాఠశాల యాజమాన్యం కూడా వారిని అభినందించారు.



## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**దౌల్తాబాద్ ఏప్రిల్ 21(జనం సాక్షి)**
మండలంలోని శేరిపల్లి బందారం గ్రామానికి చెందిన సఫాయి కార్మికుడు ఎర్రోళ్ల ప్రశాంత్ ఇటీవల కిడ్నీ సంబంధిత సమస్యతో మృతి చెందాడు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పిట్ల కనకరాజు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పంజా రమేష్,సీనియర్ నాయకులు ఎర్రయ్య, గొల్ల పెంటయ్య తదితరులు ఉన్నారు.



## ఇందుప్రియాల్‌లో వైభవంగా రథోత్సవం

**దౌల్తాబాద్ ఏప్రిల్ 21(జనం సాక్షి )**
సీతారామ చంద్ర స్వామి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రథోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. రథాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి, సీతారాముల ఉత్సవ మూర్తులను అధిష్టింపజేసి రథానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, విశేష అలంకరణలు పెద్ద ఎత్తున జరిగాయి. సీతారాముల రథయాత్ర శోభాయమానంగా సాగింది. స్వామి,అమ్మ వార్లను కనులారా చూసేందుకు రథాన్ని లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. ఉత్సవాల్లో జై శ్రీరాం అంటూ భక్తులు తన్మయత్వంలో చేసిన నామ స్మరణతో ఆయా పరిసరాలు మార్మోగాయి.

# కోనాపూర్‌లో బిజెపి ఇంటింటి ప్రచారం

**దౌల్తాబాద్ ఏప్రిల్ 21(జనం సాక్షి)**
మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావుకు మద్దతుగా గ్రామంలో ఇంటి ఇంటి ప్రచారం చేయడం జరిగింది. ప్రచారాన్ని ఉద్దేశించి బీజేపీ నాయకులు మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధి దిశలో దూసుకుపోవడంతో దేశ ప్రధాని పెద్దన్న పాత్ర పోషిస్తున్న విషయం దేశ ప్రజలకు తెలిసింది నా ప్రియమైన కుటుంబ సభ్యులారా 10 సంవత్సరాల్లో సబ్కా సాత్, సబ్కా వికాస్ ,సబ్కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ స్ఫూర్తితో పేదల కష్టాలను తగ్గించి వారి జీవితాలను సుఖం చేసే పథకాలు దేశ ప్రధాని ప్రవేశ పెట్టిన విషయాన్ని ప్రజలకు వివరించారు ప్రధానంగా 2014లో 25 కోట్ల మంది పేదరికం నుండి విముక్తి పొందారన్నారు దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి మంచినీరు అందించిన ప్రభుత్వం బిజెపి



అన్నారు ఆయుష్మాన్ యోజన జాన్ ఔషధీ చేద్దాం కోట్లాదిమంది కి వరం లాగా ఉన్నారు శ్రీరాముని జన్మస్థలమైన అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించాలని దేశ ప్రజల కళ ను మోడీ ప్రభుత్వం నెరవేర్చమని వారు గుర్తు చేశారు 500 సంవత్సరాల దేశ ప్రజల కల నెరవేర్చడంలో దేశ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.

### సంపూర్ణమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి

దేశవ్యాప్తంగా గతంలో విమానాశ్రయాల సంఖ్య 74 నుండి 149కి పెట్టి పై అన్నారు. 2047 నాటికి 4500 ట్రైల లక్ష్యంతో 41 వందే భారత్ రైళ్లను చేయడం జరిగిందన్నారు. 2014 నుండి ఈరోజు వరకు 37 కిలోమీటర్ల 2013 రోజుకి 12 కిలోమీటర్లు చొప్పున వన్ పాయింట్ 46 లక్షల కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం కోసం 3.22 లక్షల కిలోమీటర్ల గ్రామీణ రహదారులను నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రమేష్ గౌడ్, సీనియర్ నాయకుడు సత్యనారాయణ గౌడ్ ,మాజీ తాజా సర్పంచ్ స్వామి, నాయకులు అశోక్ ,లోకేష్, మైపాల్ ,స్వామి గ్రామ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన పూజలు

**కొల్చారం ఏప్రిల్ 21 (జనం సాక్షి)**
మండలంలోని పోతంశెట్టిపల్లి నూతనంగా నిర్మించారు పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో రెండవ రోజు ఘనంగా నిర్వహించారు. రెండవ రోజు మూలమంత్ర పూజ, ఫల ,పుష్ప, క్షీరాభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టపణ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది. అన్నదాన కార్యక్రమం దాత గౌడ సంఘం మండల అధ్యక్షులు ,అప్పాజీపల్లి మాజీ సర్పంచ్ నాయిని సునీత వెంకట్ గౌడ్ (గజినీ) ఆధ్వర్యంలో రెండు రోజులుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోతంశెట్టిపల్లి తాజా మాజీ సర్పంచ్ గడ్డమీది నాగరాణి నరసింహులు ,ముదిరాజ్ సంఘం కొల్చారం మండల అధ్యక్షులు గడ్డమీది నర్సింలు మరియు పోతంశెట్టిపల్లి ముదిరాజ్ సంఘం సభ్యులు పుల్లబోయిన నర్సింలు, పుల్లబోయిన పోచయ్య, గాండ్ల యాదగిరి, గడ్డమీది బ్రహ్మం, గడ్డమీది మహేష్, గడ్డమీది నాగయ్య, గాండ్ల యాదగిరి, గుండు నాని, గడ్డమీది రాములు, పుల్లబోయిన దుర్గేష్, మాజీ సర్పంచ్ కొమ్ముల యాద



గౌడ్, సాయిని రాజేష్ మరియు పోతంశెట్టిపల్లి ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.




## పూరి గుడిసె దగ్ధం

**చిన్నశంకరంపేట. ఏప్రిల్ 21 (జనం సాక్షి)**
ప్రమాదవశాస్తూ అర్ధరాత్రి నివాస పూరి గుడిసె నిప్పంటుకొని దగ్ధమైన సంఘటన సూరారం గ్రామంలో అర్ధరాత్రి చోటుచేసుకుంది. కుటుంబీకుల గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సూరారం గ్రామంలో శనివారం అర్ధరాత్రి నిమ్మ గళ్ళ చిన్న దుర్గయ్య కు చెందిన పూరి నివాస వాకిట్లో కుటుంబీకులు పడుకున్నారు. దాహం వేయగా నిద్ర లేవగా, గుడిసె వెనుక భాగం నుంచి మంటలు లేవగా గమనించి కేకలు వేయడంతో ఇరుగుపొరుగువారు సంఘటన స్థలానికి చేరుకొని బిందెలతో నీళ్లు పోసి అర్పడానికి ప్రయత్నించారు. అంతలోపే పూర్తిగా కాలిపోయింది.అందులో ఉన్న 8 వేల రూపాయలు, కింటల్ నర బియ్యం, వంట సామాగ్రి కట్టుబట్టలు పప్పు ఉప్పులు అన్ని దగ్ధమయ్యాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ మాజీ సర్పంచ్ నీరజ పవన్ గౌడ్ ఎంపీటీసీ చిలుక అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### పేదింటి వివాహానికి పుస్తే మెట్టెలు

# అందజేసిన బండారి గంగాధర్



**శివ్వంపేట ఏప్రిల్ 21 (జనం సాక్షి):**
నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన చింతల అమృత –గోపాల్‌ల కూతురు స్వాతి వివాహం ఆదివారం జరిగింది. ఈ వివాహానికి సంఘ సేవకులు బండారి సంతోష గంగాధర్ హాజరై పెళ్లి కుమార్తె కు పుస్తే మెట్టెలు అందజేశారు. పేదింటి పెళ్లిళ్లకు తోబుట్టు వుగా, ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడిగా నిత్యం ప్రజలలో ఉంటున్న బండారి గంగాధర్‌ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు మరిన్ని విస్తరించాలని గంగాధర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజిఆర్ యువసేన అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి నాగేష్, విద్యా కమిటీ చైర్మన్ పిల్లి మధు, పెద్దపులి సతీష్, బండారి పిటి ప్రవీణ్, గుర్రాల శంకర్, సాయి కిరణ్, గుర్రాల భూపాల్, పెంటమ్మ, రాజు, సంతోష్, బోను గోపాల్, బోను యాదగిరి, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, కంజర్ల ఆంజనేయులు, బోను రాములు, అలాగే గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటు వేసి మోసపోయమంటున్న ప్రజలు

- పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేలు నష్టపరిహారం చెల్లించాలి
- ఎండిన పంటలను పరిశీలించి గ్రామాల్లోని పరిస్థితులను అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలంలోని నాయినోనిపల్లి లో ఎండిన పంటలను ఆదివారం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు. అనంతరం తిరుమలగిరి గ్రామం లో ప్రస్తుత పరిస్థితులపై గ్రామస్థులని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర



ఇబ్బందులకు గురవుతన్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం గిట్టుబాటు ధరతో పాటు క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని మాయమాటలు చెప్పి ఇప్పుడు రైతులకు ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు . పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు 25 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మరికొన్ని గ్రామాల్లో త్రాగునీటి ఇబ్బందులు ప్రారంభమయ్యాయని, ప్రజలు ఇబ్బంది పడుతున్న ఎవరూ పట్టించుకోవడంలేదని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు పార్లమెంట్ ఎన్నికల్లో ఎలా గెలవాలి అన్న ఆలోచన తప్ప, ప్రజల గురించి ఆలోచించే సమయం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నమ్మి మోసపోయి కాంగ్రెస్ కు ఓటేశామని ఇప్పుడు బాధపడుతున్నామని పలు గ్రామాల ప్రజలు తమకు చెబుతున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏనాడూ ఇలాంటి పరిస్థితి లేదని , ప్రజలు కేసీఆర్ పాలననును గుర్తు చేసుకుంటున్నారని ఆయన చెప్పారు. ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్ బిజెపిలకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, అన్ని విధాలుగా అండగా ఉండే మహబూబ్ నగర్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి



## ఉభయ తెలుగు రాష్ట్రాల హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు కమలానంద భారతి మహాస్వామి

**మఖ్తల్ ఏప్రిల్ 21 (జనం సాక్షి)**

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని, భగవంతుని నామస్మరణతోనే ప్రతి ఒక్కరికి ముక్తి లభిస్తుందని ఉభయ తెలుగు రాష్ట్రాల హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు గన్నవరం శ్రీ భువనేశ్వరి పీఠాధిపతి కమలానంద భారతి మహాస్వామి అన్నారు. ఆదివారం ఉట్కూరు మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో త్రిశక్తి పీఠాధిపతి శ్రీ ఆదిత్య పరా శ్రీ ఆధ్వర్యంలో అంబాత్రయ క్షేత్రంలో నాలుగవ ఏడాది గో కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమలానంద భారతి స్వామి, నేరడుగోం పీఠాధిపతి పశ్చిమ సిద్ధి లింగేశ్వర స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ కుటుంబ జీవన విధానం, కట్టు, బొట్టు ఆచారాలు, కుల వ్యవస్థ, సంస్కృతి సంప్రదాయాల గురించి శాస్త్ర యుక్తంగా వివరించారు. ప్రతి ఒక్కరు కూడా రామాయణంలోని రాముని, సీతలను ఆదర్శంగా తీసుకోవాలని వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ప్రతి ఒక్కర%శీ% సత్ప్రవర్తన, సన్మార్గంలో నడిస్తే మన తరువాతి తరం కూడా అదే మార్గంలో నడుస్తుందని తెలిపారు. అనంతరం త్రిశక్తి పీఠాధిపతి ఆదిత్య పరాశ్రీ గో కల్యాణం గురించి వివరించారు. గోవు అంటే ముక్కోటి దేవతల స్వరూపమని, గోవుని పూజించడం వల్ల పాప విముక్తులమవుతామని, గోవుపాలు తాగిన వారికి మెదడు చురుకుగా ఉంటుందని, గోపెడతో నేల సారవంతమవడమే కాకుండా ప్రకృతి కూడా శక్తివంతమవుతుందని అన్నారు. గోవు సర్వ ధర్మములకు మూలమని, సకల ఐశ్వర్యములకు ప్రతి రూపమని సమస్త దేవతలు కొలువైయున్న గోమాతను పూజించడం ఎంతో పుణ్యదాయకమని అన్నారు. మనకు ధర్మశాస్త్రాలు చెబుతున్నాయని అంతకన్నా కోటిరెట్లు గొప్పదైన గోమాత యొక్క కళ్యాణ%శీ% అనంత కోటి యాగములు చేసిన పుణ్యం సిద్ధించునని గోమాత కల్యాణం అంతటి గొప్పదన్నారు. పశుసంపద పెరిగితే నేల కూడా సారావంతమవుతుందన్నారు. అంతకుముందు గో కళ్యాణం వధువు గోమాత శ్రీ వాణి, వరుడు వృషభం శ్యాంసుందరర్ తో వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వాములకు సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు డి.కృష్ణయ్య, మహేష్ గౌడ్, జి హన్మి రెడ్డి, ఎం వెంకటయ్య గౌడ్, ఆంజనేయులు గౌడ్, రాజప్ప,రామలింగం గౌడ్ మరియు భక్తులు ఉట్కూర్ కృష్ణయ్య గౌడ్, విజయ సింహ రెడ్డి తోపాటు వివిధ ఉభయ తెలుగు రాష్ట్రాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి

**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 21 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని కంబాలాపూర్ తాండాలో అంగోత్ కృష్ణ కుమార్తె వివాహ వేడుకల్లో మరియు వెంకటాపూర్ గ్రామానికి చెందిన పసుల పెద్ద వెంకటయ్య కుమారుడి రాఘవేంద్ర వివాహానికి మరియు పెంట గుంతల రంగస్వామి కుమారుడు భాస్కర్ గుడి కాలిన కుమారుడు వంశీ మరియు గుంపన్పల్లి బొక్కలయ్య కుమారుడు రంగస్వామి వివాహ వధువు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బలరాం నాయక్, పెబ్బేరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు, తండా నాయకుడు గోపాల్ నాయక్, లోకేష్ నాయక్, శంకర్ నాయక్, రామచంద్రి రామరాజు తిరుపతయ్య, గంగన్న, శీను పాల్గొన్నారు.

## కొత్త సూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి ఉచిత అంబలి సేవా కేంద్రం ప్రారంభం

**మఖ్తల్ ఏప్రిల్ 21 (జనం సాక్షి)**



కొత్తసూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి 26వ సంవత్సర వార్షిక అంబలి కేంద్రంను మఖ్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదివారం ప్రారంభించారు. కొత్త నవార్యనారాయణగుప్తా ఆధ్వర్యంలో సోదరులు కొత్త శ్రీనివాస్ గుప్తా, కొత్త జగదీశ్ గుప్తా, కొత్త నర్సిములు గుప్తా, డాక్టర్ కిరణ్ తదితరుల సమక్షంలో కొత్తసూగయ్య, రత్నమ్మ చిత్రపటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, ప్రజలకు ఉచిత అంబలి కేంద్రంను ప్రారంబించారు. గత 25 సంవత్సరాల నుంచి అంబలికేంద్రంను మఖ్తల్ పట్టణంలో కొత్త సూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని, దీంతోపాటు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని, బీదవారికి పుస్తెలు, బొట్టులు, బట్టలు, బియ్యం తదితర వస్తువులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు బాలక్రిష్టారెడ్డి, లక్ష్మారెడ్డి, గవినోళ్ల గోపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కట్టా సురేశ్ గుప్తా, కోళ్ల వెంకటేశ్, గోలపల్లి నారాయణ, కావలి తాయప్ప, వల్లంపల్లి లక్ష్మణ్, నీలప్ప, రహీంపటేల్, రవికుమార్, అమర్, కల్లూరి గోవర్దన్, చందాపూర్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతా రాముల వారి ఊరేగింపు, జాతర

**కోహెడ ఏప్రిల్ 21 (జనం సాక్షి):**

కోహెడ మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయస్వాముల వారి ఆలయంతో పాటు మండలంలోని రామచంద్రపురం గ్రామంలో గల శ్రీ సీతారామాంజనేయ స్వాములవారి దేవస్థానంలో ఆదివారం స్వామివారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చరణల మధ్య భక్తుల ఆట పాటలతో స్వామి వారిని ఆలయ ఆవరణ ముందు ఊరేగింపు కొనసాగింది. ఆలయ అర్చకులు డాక్టర్ కోహెడ ప్రసాద్ రావు శర్మ అలాగే పురోహితులు పాల్గొని స్వామి వారిని రథంపై ఊరేగింపు చేసి అనంతరం ఆలయంలో ప్రతిష్టించారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల పెద్దలు, వివిధ సంఘాల ప్రతినిధులు, భక్తులు పాల్గొని స్వామి వారి ఉత్సవంలో పాల్గొన్నారు.

## నేడు కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రాం

**మల్దకల్ ఏప్రిల్ 21 (జనంసాక్షి)**

మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో ఈ నెల 22వ తేదీన సోమవారం నాడు సాయంత్రం 06:00 గంటలకు గద్వాల ఎస్పీ ఆదేశాల మేరకు మల్దకల్ ఎస్సై ఆధ్వర్యంలో కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ఎస్సై సురేష్ గౌడ్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ ప్రజలు అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.



## ప్రజల భద్రత కొరకు పోలీస్ కవాతు

### ఎస్సై శ్రీనివాస్

**మక్తల్ ఏప్రిల్ 21 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతపై, భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఉట్కూర్ మండలంలోని సమస్యత్మక గ్రామాలైన నాగిరెడ్డిపల్లి, మల్లేపల్లి గ్రామాలలో ఆదివారం సాయంత్రం కేంద్రం సాయుధ పోలీసు బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ..పార్లమెంటు లోక్ సభ ఎన్నికలలో సమస్యాత్మక గ్రామాలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి కేంద్ర బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని, ఎన్నికల సమయంలో లోకల్ పోలీసులతోపాటు కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు విధులు నిర్వర్తిస్తారని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



## ఏదుల ఎర్రగట్టు వీరాంజనేయ స్వామి మాలధారణ కార్యక్రమం

**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 21 (జనం సాక్షి)**

ఏదులఎర్రగట్టు వీరాంజనేయ స్వామి దేవాలయంలో మాలాధారణ ధరించిన స్వాములందరు కూడా ఆధ్యాత్మికంగా సనాతన ధర్మాన్ని హిందూ ధర్మాన్ని పెంపొందించేలా ఆంజనేయస్వామి మాలాధారణ చాలా విశిష్టమైనది అని తెలియజేశారు శ్రీశ్రీ హనుమత్ పీఠాధిపతి జయరామ్ గురుస్వామి వీరిచే మాలాధారణ మండల దీక్ష జరుపుకోవాలని భక్తులకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వనపర్తి జిల్లాధూప దీప నైవేద్య సంఘం అధ్యక్షుడు లక్ష్మీకాంతాచార్యులు, ఆలయ ధర్మకర్త మొగలి మశన, ఆలయ అర్చకులు మరియు ఆలయ కమిటీగ్రామ భక్తులు పాల్గొనడం జరిగినది.